నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
21 డిసెంబర్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# పులిపాక పాఠశాల విద్యార్థులకు
# పట్టెడన్నం కరువాయె..!



మధ్యాహ్న భోజనం నిధులు గోల్‌మాల్?
- మధ్యాహ్నం భోజనంలో గుడ్లు మిస్...
- పారిశుధ్యం పరిసరాలను పట్టించుకోని హెచ్‌ఎం...
- ధ్వని కాలుష్యంతో విద్యార్థుల అగచాట్లు..
- ఆటపాటలకు అంతరాయమేనా..



ప్రమాదభరితంగా ఉన్న పాత భవనం

క్లాస్ రూం ఎదురుగానే ద్విచక్ర వాహనాలు





నీళ్ల చారు, ముద్ద ముద్ద అన్నం

**గుంటూరు మేజర్ న్యూస్:**
గుంటూరు నగరంలో అతి ప్రాచీనమైన పాఠశాలగా పేరుపొందిన పులిపాక ప్రభుత్వ పాఠశాల (శ్రీ మహాకవి తిక్కన పులిపాక హనుమంతరాయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) విద్యార్థులు అర్ధాకలి తోనే అలమటిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి, విద్యార్థుల బాగోగుల గురించి, పాఠశాల అభివృద్ధి గురించి, విద్యా ప్రమాణాలను పెంచేలా కృషి చేయాల్సిన మండల విద్యాశాఖ అధికారే ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యా యులుగా వ్యవహరిస్తున్న ప్పటికీ విద్యార్థుల అర్ధాకలి తీరడం లేదు. ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థుల కోసం అందిస్తున్న పౌష్టికాహారం కూడా సకాలంలో అందించలేని స్థాయిలో ఈ పాఠశాల నిర్వహణ కొనసాగుతోంది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్న బివి రమణయ్యకు అదనంగా గుంటూరు పశ్చిమ మండలంలో ఎంఈఓగా అదనపు బాధ్యతలు ఉన్నాయి. ఈ విధంగా ఒకటికి రెండు బాధ్యతలు కావడంతో ఎవరు వెళ్లినా.. ఎవరు అడిగినా.. ఇక్కడ కాకపోతే అక్కడ ఉంటారనే సమాధానమే విద్యార్థుల తల్లిదండ్రులకు, వివిధ అవసరాల నిమిత్తం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయ వర్గానికి ఎదురవుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు ఎంఈఓ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలకే సరైన మౌలిక వసతి సదుపాయాలు లేకపోవడం ఒక విశేషం అయితే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారంలో ప్రధానమైన కోడిగుడ్లు కూడా గత నాలుగు రోజులుగా అందించకుండా కాలాన్ని నెట్టకొస్తున్న తీరు పాఠశాలలోని ఉపాధ్యాయులను సైతం విస్మయానికి గురిచేస్తోంది. ఈ పాఠశాలలో అడుగు పెట్టాలంటే ముందస్తుగా బురదలో కాలు పెట్టాల్సిందే. ఇలా బురదలో వేసిన కాళ్లతోనే పాఠశాలలో అడుగుపెడుతుండడం వలన పాఠశాల అంతా అప్రశుభ్రంగా మారిపోయి దుర్వాసనను వెదజల్లుతోంది. వివరాల్లోకి వెళితే...

కొంతమంది దాతలు పేద విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రతి పేద కుటుంబానికి విద్యను అందించాలని సదుద్దేశంతో గుంటూరు నగరానికి నడిబొడ్డున ఉన్న పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పక్కన కొంత స్థలంతో పాటు ఒక భవనాన్ని కూడా అందజేశారు. ఇందుకుగాను ప్రభుత్వం కూడా దాతల స్ఫూర్తిని తెలిపేలా శ్రీ మహాకవి తిక్కన పులిపాక హనుమంతరాయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( పులిపాక హై స్కూల్ ) అనే పేరును

మిగతా 3వ పేజీలో

# దొంగతనం చేయాలంటేనే
# దొంగలు భయపడాలి

దొంగతనం
చేయాలంటేనే దొంగలు భయపడాలి...
దొంగ సొమ్ము విక్రయించిన వారు, కొనుగోలు చేసిన వారు నేరస్తులే. . పాత నేరస్తులపై నిఘా పెట్టండి... నేరస్తుల కదలికలను నిరంతరం పరిరక్షించండి... అధునాతన పోలీస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించండి... సొమ్మును రికవరీ చేసి బాధితులకు అందించినప్పుడే పోలీసుల పరపతి సమాజంలో పెరుగుతుంది... దొంగతనాల కేసులో దర్యాప్తు ముమ్మరం చేయాలి... క్రైమ్ పోలీసుల కదిలిక బలంగా ఉంటే దొంగతనాలు తగ్గుతాయి... పాత దొంగలు ఎక్కడ ఉన్నారు? వాళ్లు ఏం చేస్తున్నారు? గతంలో ఎలాంటి దొంగతనాలు చేశారు? ఇప్పుడు దొంగతనాలు చేయడానికి ఏవైనా మార్గాలు వెతుకుతున్నారా? ఇలాంటి కదలికలపై గట్టి నిఘా పెట్టాలి.. దొంగతనాలను విభజించి క్రైమ్ పోలీసులు బృందాలు గా ఏర్పడి దొంగలను పట్టుకుని వాళ్ళ ఆట కట్టించాలి అంటూ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ పోలీస్ అధికారుల సమావేశంలో మాట్లాడారు. నేరస్తుల ను ఎలా అన్వేషించాలి, కట్టడి చేయాలో, ఎలాంటి నిఘా పెట్టాలో ఆయన వివరించిన తీరు ఎంతో చక్కగా ఉంది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో



- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి
- జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసుల సమావేశం
- జిల్లా సిపిఎస్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం
- పాత, కొత్త నేరస్తుల కదలికలపై నిఘా.
- చైన్ స్నాచింగ్ కు పాల్ప పాల్పడితే గుణపాఠం చెప్పండి.
- దొంగతనాలు మళ్లీ మళ్లీ చేయకుండా కఠిన చర్యలు
- దొంగ సొమ్ము కొనే వారు, అమ్మే వారిపై కూడా చర్యలు



జిల్లాలో దొంగతనాల కేసుల దర్యాప్తు, దొంగల అన్వేషణ, సొమ్ము రికవరీలో క్రైమ్ పోలీసుల పాత్ర ఎంతో కీలక మనీ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సిపిఎస్ పోలీసు అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసులకు అనేక సూచనలు చేశారు. గుంటూరు జిల్లాలో నేరాలు జరగకుండా పోలీసులు ఎలా వ్యవహరించాలో కూడా ఆయన చక్కగా వివరించారు. క్రైమ్ పోలీసుల చర్యలు ఎప్పుడైతే

మిగతా 3వ పేజీలో

## ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలి

**క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ రెవరెండ్ యం. విక్టర్ మోజస్, మదనపు కాపరి రెవరెండ్ రత్నబాబు**



పెదకాకాని, మేజర్ న్యూస్:- ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని పాస్టర్స్ రేవరెండ్ ఎమ్. విక్టర్ మోజేష్, అదనపు కాపరి జే. రత్నబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకాని ఏ ఈ ఎల్ సి క్రీస్తు కృపాలయం గానుగ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా ఘనంగా చేసుకునే పండగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు జన్మాన్ని పురస్కరించుకొని చేసుకుని అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండుగని తెలిపారు. నన్ను నిన్ను రక్షించేది పరలోకానికి నడిపించేది యేసు క్రీస్తే అన్నారు. మనం పరలోకానికి నడిపించే వారుగా ఉండాలని అన్నారు. యేసు మంచి కాపరి మనకు కావాల్సిన ప్రార్థన ద్వారా జయించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా నిర్వహణ

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో వెల్లటూరు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ పద్మజ పోషకాహార పక్వాడ కార్యక్రమం గురువారం. నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తల్లులు గురించి పౌష్టికాహారం గురించి తలలకు అవగాహన కల్పించారు తల్లులు బాలింతలు గర్భిణీలు అంగన్వాడి కేంద్రం అందించే పౌష్టికాహారం సరైన సమయానికి తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని మాట్లాడారు. అలాగే వేసవి కాలంలో ఎండల తీవ్రత గురించి జాగ్రత్త తెలియపరిచారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె మాట్లాడారు .కార్యక్రమంలో బాలింతలు గర్భవతులు పిల్లలు ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోండి. - గుజ్జుల పాపిరెడ్డి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని మండాది గ్రామం నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మండల టిడిపి అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, అభిమానులు వంద రూపాయల ఖర్చుతో సభ్యత్వ నమోదు చేసుకోవడం వలన జనవరి నుండి 5 లక్షల రూపాయల బీమాను పొందగలరని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకుని విజయవంతం చేయవలసిందిగా మనవి చేశారు.

## కలెక్టరేట్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో శుక్రవారం రాత్రి ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం, జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర ఎనీ క్రిష్టినా తో పాటు.పలువురు అధికారులు, ఉద్యోగులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరులో బోల్ట్ సేవలను ప్రారంభించిన స్విగ్గీ



**గుంటూరు మేజర్ న్యూస్ :** అగ్రగామి ఆన్ డిమాండ్ కన్వీనియెన్స్ ప్లాట్‌ఫారమ్ స్విగ్గీ లిమిటెడ్ గుంటూరు నగరానికి 10 నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ బోల్ట్ ను గురువారం నుంచి ప్రారంభించింది. ఈ సందర్భంగా స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో మాట్లాడుతూ బోల్ట్ ప్రసిద్ధ రెస్టారెంట్‌లు క్యూఎస్ఆర్ ల నుండి కేవలం 10 నిమిషాల్లో తాజా త్వరగా తయారు చేయగల ఆహారాన్ని డెలివరీ చేస్తుందన్నారు. స్విగ్గీ దేశవ్యాప్తంగా 400 కి పైగా నగరాలకు బోల్ట్‌ను విస్తరించిందని, 40,000 కంటే ఎక్కువ పాల్గొనే రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. గుంటూరు లోని కస్టమర్లు నగరంలోని 192 రెస్టారెంట్లలోని 13 వంటకాల నుండి 4.8 వేల వంటకాల నుండి ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారులు నాయుడు గారి కుండ బిర్యానీ, క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్ మరియు రెడ్ బకెట్ బిర్యానీ వంటి ప్రాంతీయ ఇష్టమైన వాటితో పాటు కే ఎఫ్ సీ, సబ్‌వే, ఫాసోస్, క్యూర్‌ఫుడ్స్ మెక్‌డొనాల్డ్స్ వంటి ప్రసిద్ధ జాతీయ బ్రాండ్‌ల మిశ్రమాన్ని ఎంచుకోవచ్చునన్నారు. గుంటూరులోని కస్టమర్‌లు దావత్ బిర్యానీ హౌస్, అమరావతి ఫుడ్ కోర్ట్, హెూటల్ బాబు బిర్యానీ పాయింట్, వరలక్ష్మి టిఫిన్స్, మౌర్య టేస్టీ ఫుడ్స్, వైస్రాయ్ బిర్యానీ పాయింట్ మరియు హెూటల్ శ్రీ శంకర విలాస్, ఓరియన్‌తో సహా అనేక టాప్ రెస్టారెంట్‌ల నుండి ఆర్డర్ చేయవచ్చు అని చెప్పారు. గుంటూరులో, బోల్ట్ మొత్తం ఆర్డర్‌లకు 12.5 శాతం పైగా సహకారం అందిస్తోందని, వేగం కోసం బోల్ట్ రూపొందించబడిందని, స్విగ్గి లిమిటెడ్ బోల్ట్ రుచి, తాజాదనం లేదా నాణ్యతపై రాజీపడకుండా అనేక రకాల వంటకాలను అందిస్తుందని చెప్పారు.

## త్రాగునీటి సరఫరాలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో త్రాగునీరు సరఫరాలో అంతరాయానికి అధికారులు మరియు సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆరోపించారు. శుక్రవారం మునిసిపల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యి పలు ప్రజా సమస్యలను సభా సాక్షిగా లేవనెత్తి అధికారుల తీరును ఎండగట్టారు. నగర శివారు ప్రాంతాలే కాకుండా నడిబొడ్డున ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఉన్నదన్నది వాస్తవమని, గత 20 రోజుల క్రితం మా కార్యాలయానికి ప్రజలు వచ్చి తరచూ త్రాగునీరు సమస్య పైనే ఫిర్యాదు చేశారన్నారు. ఈ సమస్యకు సమాధానం అడిగితే మీరు (అధికారులు) ఎలక్ట్రికల్ డిపార్టుమెంటును సాకుగా చూపిస్తున్నారు, హెచ్.యల్.ఆర్ నుండి మా నియోజకవర్గానికి నీటి సరఫరా జరుగుతుంది, ఏయే ప్రాంతాలకు ఎంత మేర నీటి సరఫరా చేస్తున్నారో అనే సమాచారం ఉందా అని అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ నీటిసరఫరా అంతరాయానికి ప్రధాన కారణం ఏ.ఈ ఫిట్టర్లు మరియు సిబ్బంది అవకతవకలకు పాల్పడి అనధికార కనెక్షన్లు ఇవ్వడం, లీకేజీలు జరుగుతున్నా పట్టించుకొకపోవడం వలనే ఈ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, కొన్ని ప్రాంతాలకు పక్షపాతంగా మంచినీటి సరఫరా చేయటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి, హెచ్.యల్.ఆర్ నుండి 22ఎంఎల్‌డి మాత్రమే నీటి సరఫరా వస్తుంటే 30 %మీణ% వస్తున్నదని అధికారులు తమని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఏ ప్రాంతానికి ఎంత నీళ్ళు కేటాయించేస్తున్నారన్న దాని మీద నీటి లెక్కలు జరపాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

# జీఎంసీ కౌన్సిల్లో ప్రొటోకాల్ రగడ

**మంచినీళ్లు అసౌకర్యంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు - శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద ఆర్ యు బి కూడా నిర్మించాలి**

గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగర పౌరులకు కనీస అవసరాలు అయినా మంచినీళ్ళు సదుపాయం కూడా లేదని, పారిశుద్ధ్య సమస్య మెండుగా ఉందని ఈ పరిస్థితిని అధిగమించకుండా ఇన్నాళ్లపాటు సభలు సమావేశలతో కాలం వెళ్లదీస్తున్న అధికారుల పనితీరును మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గల్లా మాధవి, బి రామాంజనేయులు, ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం లు అధికారుల పనితీరు పై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థలో సాధన సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గుంటూరు నగరానికి సమీపాన ఉన్న గోరంట్ల లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎప్పటికీ పూర్తి కాకపోవడం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరితగతిన గోరంట్ల వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే పాత కాంట్రాక్టర్ను మార్చి కొత్త కాంట్రాక్టర్ కు బాధ్యతలు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగరంలో ఖాళీ స్థలాలపై చెత్త పనులు వేసే క్రమంలోనే క్లీనింగ్ పనులు కూడా విధించేలా కొత్త సిస్టం తీసుకురావాలని సమావేశంలో ప్రతిపాదించారు. గుంటూరు నగరపాలక సంస్థలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంకర విలాస్ బ్రిడ్జి పునర్నిర్మాణం అంశంలో ఆర్ఓబి తో పాటు ఆర్ యు బి కూడా నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కోరారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ ను వెంటనే తొలగించాలని, పాత బకాయిలను వెంటనే వసూలు చేయాలని నగరపాలక సంస్థకి నష్టం కలిగించే అంశాలపై కఠినంగా వ్యవహరించాలని కార్పొరేటర్లు అధికారులకు సూచించారు.

**సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలి: ఎమ్మెల్సీలు కేసు లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం**

ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యల అజెండగా ముందుకు సాగాలని, పార్టీల మధ్య వివాదాలను పక్కనపెట్టి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్సీలు కేసు లక్ష్మణరావు చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. ప్రోటోకాల్ అంశంలో అధికారులు చొరవ తీసుకొని ముందుకు సాగాలని అందరికీ శుభ ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఎవరికి అధికారం శాశ్వతం కాదని అధికారులు మాత్రం ప్రభుత్వానికి జవాబుదారీతనంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**అధికారులను అడిగితే టిడిపి కార్పొరేటర్లు సమాధానం చెప్పడం శోచనీయం : కార్పొరేటర్లు**

నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో అధికారులను ప్రశ్నలు అడిగితే నీళ్లు నములుతున్నారని , వారు చెప్పలేని ప్రశ్నలకు టిడిపి సభ్యులు సమాధానం చెప్పడం శోచనీయమని కొందరు వైసిపి కార్పొరేటర్లు అసహన వ్యక్తం చేశారు. తమకు మైకులు ఇవ్వడం లేదని మరికొందరు టిడిపి కార్పొరేటర్లు, మరికొందరు వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తమ ప్రశ్నలు అడిగిన సందర్భంగా మైకులు కట్ చేయడం మేనేజర్ యొక్క నిరంకుశ తత్వానికి నిదర్శమని దుయ్యబట్టారు. కౌన్సిల్ హాల్ లో కింద కూర్చుని టిడిపి కార్పొరేటర్ లో నిరసన వ్యక్తం చేశారు.

**ప్రజా సమస్యలపై దృష్టి సారించండి : ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, రామాంజనేయులు, గళ్ళ మాధవి**

ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని గతంలో ఎలా నడిచినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి దిశగానే అవినీతిని నిర్మూలిస్తూ ముందుకు సాగాలని ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, రామాంజనేయులు, గళ్ళ మాధవి లు కౌన్సిల్లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ను సూచించారు. ఇకపై అందరూ కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రతి డివిజన్ అభివృద్ధి జరిగేలా చూడాలని సూచించారు. అన్ని ప్రశ్నలు చర్చిండానికి సమయభావం సరిపోకపోవడంతో 28వ తేదీకి సమావేశం వాయిదా వేసినట్లు మేయర్ ప్రకటించారు.









# మాచవరంలో మండల సర్వసభ్య సమావేశం

**నెలల నుండి ఎంపీటీసీలకు గౌరవ వేతనం అందలేదు - సమావేశానికి అధికారులు గైర్హాజరు**



మాచవరం మేజర్ న్యూస్ : మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దారం అంబులమ్మ అధ్యక్షతన నిర్వహించారు. తాసిల్దార్ క్షమారాణి మాట్లాడుతూ మండలంలో నాలుగు గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని, మల్ల రీ సర్వే మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. రెవెన్యూ సమస్యలు నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎండిఓ డి వెంగళరావు మాట్లాడుతూ అధికారులు సమావేశానికి అందరూ హాజరైనట్లు అయితే ప్రజాప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలుపవచ్చునని ఆయన అన్నారు. అందరు సమన్వయం తో మండలం అభివృద్ధి చేయవచ్చునన్నారు. పంచాయతీరాజ్ మాట్లాడుతూ మండలంలో 25 మినీ గోకులాలు మంజూరయ్యాయని, సీసీ రోడ్లు డ్రైనలు సుమారు రెండు కోట్ల 41 లక్షలతో అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ శాఖ అధికారులతో ఎంపీడీవో మాట్లాడించారు. జడ్పిటిసి జే శివ యాదవ్ మాట్లాడుతూ అధికారులు ఎక్కువ హాజరు కావడం లేదని వచ్చే సమావేశానికి అందరూ హాజరు అయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. మాచవరం మేజర్ గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో నైట్ డ్యూటీ లో ప్రభుత్వ సిబ్బంది అత్యవసర పరిస్థితిలో ప్రజలు వచ్చిన వైద్య సేవలు అందించాలన్నారు. ఎంపీటీసీలకు 11 నెలల నుండి గౌరవ వేతనం అందలేదని తెలపగా ఐదు నెలలకు గౌరవ వేతనం బిల్లును పంపించామని డబ్బులు ఇంకా పడలేదని ఆయన తెలిపారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎడ్లపల్లి రామారావు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి చెందుతుందని, ఇప్పటివరకు ఉన్న సమస్యలు అన్ని తీరతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ ప్రసాద్ వివిధ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం చేయాలంటేనే దొంగలు భయపడాలి

(మొదటి పేజీ తరువాయి)

వేగంగా ఉంటాయో అప్పుడు దొంగల కదలికలు సన్నగిల్లుతుందని చెప్పారు.దొంగతనాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి, పోలీస్ శాఖ నుండి ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటే వారు మరల దొంగతనాలకు పాల్పడరో ఆ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచుగా పాత, కొత్త దొంగలను విచారిస్తూ, వారు ఎక్కడ ఉంటున్నారు...?, ఏం చేస్తున్నారు...?, గతంలో ఎటువంటి దొంగతనాలు చేశారు..?, ప్రస్తుతం ఏవైనా దొంగతనాల్లో పాల్గొన్నారా...? వంటి పలు విషయాలను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. దొంగతనాలను వివిధ రకాలుగా విభజించి, క్రైమ్ పోలీస్ వారు పలు బృందాలుగా ఏర్పడి దొంగలను అన్వేషించాలని చెప్పారు. పగలు దొంగతనాలు, రాత్రి దొంగతనాలు, వాహన దొంగతనాలు, అతి తీవ్రమైన దొంగతనాల పై క్రైమ్ పోలీసులు నిఘా పెట్టాలని చెప్పారు. ఎవరు ఎక్కువగా దొంగతనాలు చేస్తున్నారు...? ఎవరిమీద ఎక్కువ కేసులు ఉన్నాయి...? ప్రస్తుతం ఎవరు దొంగతనాలకు పాల్పడుతున్నారు...? వంటి వారిని గుర్తించి వారిపై నమోదైన కేసులను కోర్టుల్లో త్వరితగతిన విచారణ జరిపించి, వారికి చట్టపరంగా శిక్షలు పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ తో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా దొంగలు ఎక్కువగా ఏ ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడుతున్నారు...?, ఏ సమయంలో పాల్పడుతున్నారు...?, ఏ విధంగా పాల్పడుతున్నారు...? కనిపెట్టి ఆయా ప్రాంతాలను గూగుల్ మ్యాపింగ్ తో అనుసంధానం చేసి, అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సిన బాధ్యత మనపైనే ఉందని చెప్పారు. జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, తరచుగా దొంగతనాలు జరిగే ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల సహాయంతో తరచుగా పరిశీలన చేయాలి.పోలీస్ స్టేషన్ల అధికారులు , సిబ్బంది సమన్వయంతో రాత్రి సమయాల్లో సంచరించే వ్యక్తుల నుండి మొబైల్ ఫింగర్ ప్రింట్ స్కానింగ్ పరికరాలను ఉపయోగించి వేలి ముద్రలు సేకరించి వాటిని సెంట్రల్ క్రైమ్ సిస్టం డేటాతో పోల్చుకొని, ఏమైనా అనుమానం ఉంటే వారిని అదుపులోకి తీసుకుని విచారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. దొంగతనం చేసిన సొత్తును అమ్మే వారిని, కొనేవారిని, లావాదేవీల్లో మధ్యవర్తిత్వం చేసేవారిని గుర్తించి వారి వద్ద నుండి దొంగల సమాచారాన్ని సేకరించాలని చెప్పారు. దొంగ సొత్తును కొనకుండా వారికి తగిన కౌన్సిలింగ్ నిర్వహించి, దొంగ సొత్తు కొంటే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని తెలియ పరచాలని ఎస్పి అధికారులకు సూచించారు. వెండి – బంగారు నగలు, ద్విచక్ర వాహనాలు, ఏదైనా వస్తువులను తాకట్టు పెట్టుకునే వారిని గుర్తించి, ఏదైనా వస్తువులను తాకట్టు పెట్టుకునేటప్పుడు తాకట్టు పెట్టే వారి వివరాలు, వారు తెచ్చిన సొమ్ము / వస్తువుల) తాలూకు వివరాలను సరైన క్రమంలో పుస్తకాల్లో పొందుపరచాలని తెలియపరచాలి. లేనిపక్షంలో వారు కూడా చట్టపరంగా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్ కు పాల్పడే వ్యక్తులపై దృష్టి పెట్టి ఆ దొంగలు మన ప్రాంతం వారేనా లేదా మరే ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ చైన్ స్నాచింగ్ చేస్తున్నారా అనే సమాచారాన్ని సేకరించాలి.చైన్ స్నాచింగ్, పలు దొంగతనాల కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను త్వరితగతిన చేదించాలని చెప్పారు. బాధితులు పోగొట్టుకున్న దొంగతనానికి గురైన సొమ్మును రికవరీ చేసి వారికి అందించి, ప్రజలకు పోలీసు వారు ఉన్నారని భరోసా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క క్రైమ్ పోలీస్ అధికారు లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రణాళికా బద్ధంగా విధి నిర్వహిస్తే ఎంతటి కేసులైన చేదించవచ్చు. కావున అందరూ శక్తి వంచన లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు సిసిఎస్ డిఎస్పి శివాజీ రాజు, డి సి ఆర్ బి సిఐ నరసింహారావు , సిసిఎస్ సిఐలు అల్తాఫ్ హుస్సేన్, సుబ్బారావు, వెంకన్న చౌదరి, సోషల్ మీడియా సీఐ నరేష్ కుమార్ , ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాషా సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పులిపాక పాఠశాల విద్యార్థులకు పట్టెడన్నం కరువాయే..!?

(మొదటి పేజీ తరువాయి)

నామకరణం చేశారు. ఇంతటి దానగుణంతో అప్పటి మహాకవి తిక్కన పేరుతో వెలిసిన ఈ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ పాఠశాలలో సుమారు 410 మంది రోల్ ఉండగా 367 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లుగా అటెండెన్స్ ఉంది. వీరిలోనూ కేవలం 319 మందికి మాత్రమే మధ్యాహ్న భోజనం రెడీ చేసినట్లుగా ఎండిఎం నిర్వాహకులైన పార్వతి ఏజెన్సీ వారు పేర్కొన్నారు.

**మధ్యాహ్నం భోజనం బాగోలేదు : అన్వర్**



మధ్యాహ్న భోజనం బాగుండడం లేదని, తాను ఇంటి వద్ద నుండే క్యారేజీ తెచ్చుకొని వరండాలోని భోజనం చేస్తానని ఇదే పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అన్వర్ పేర్కొన్నారు. ఇలా ఎప్పటినుండి తెచ్చుకుంటున్నావు క్యారేజీ అని సూర్య ప్రతినిధి ప్రశ్నించగా ఎప్పటి నుండో తెచ్చుకుంటున్నానని అమాయకంగా బదులిచ్చారు.

**సార్ అన్నం దుద్దుగా ఉంటుంది : అబ్దుల్ రవూఫ్**



తాను మధ్యాహ్నం భోజనం పాఠశాలలో తినకుండా ఇంటి వద్దనుండే గ్యారేజీ తెచ్చుకుని తింటున్నానని, తనలాగే చాలామంది ఇంటి వద్ద నుండే క్యారేజీలు తెచ్చుకొని అన్నం తింటున్నారని ఎనిమిదో తరగతి చదువుతున్న అబ్దుల్ రవూఫ్ అనే విద్యార్థి తెలిపారు. సాంబార్ వేసి అన్నం పెడుతున్నారని, ఇలా కొద్ది రోజులు తిన్న తర్వాత బాగోలేక ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నానని తోటి విద్యార్థులతో కలిసి బోసి నవ్వులతో చెప్పుకొచ్చారు.

**సోమవారం నుండి గుడ్లు లేవు: ఇండియన్ ఏజెన్సీ నిర్వాహకురాలు**

సోమవారం నుండి విద్యార్థులకు మధ్యాహ్నం పూట భోజనం అందించడానికి గుడ్లు ఇవ్వడం లేదని, ప్రధానోపాధ్యాయుల వారే పైనుండి రాలేదని చెప్పారని, ఈ కారణంగా ఉన్న దానితోనే సరిపెడుతున్నామని మధ్యాహ్నం భోజనం అందించే పార్వతి ఏజెన్సీ వారు పేర్కొన్నారు. సోమవారం బుధవారం శుక్రవారం చిక్కీలు అందజేస్తామని, మంగళవారం గురువారం శనివారం రాగిజావ పోస్తామని, గుడ్లు మాత్రం సోమవారం నుండి శనివారం వరకు ఐదు రోజులపాటు అందజేసేవా తమకు మెనూ ఉందని తెలిపారు. గుడ్లు ఎందుకు రావడం లేదో తమకు తెలియదని, ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుల వారే తమకు మెను అందజేస్తారని తెలిపారు.

**పొంతన లేని లెక్కలు... నిధులు గోల్‌మాల్?**

పులిపాక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతానికి, భోజనం చేసే విద్యార్థుల సంఖ్యకు ఉన్నట్లుగా తేటతెల్లమైంది. అయితే ప్రధానోధ్యాయుల వారే స్వయంగా ప్రభుత్వం నిర్దేశించన మేరకు డైట్‌ను మధ్యాహ్న భోజన ఏజెన్సీకి అప్పగించడం పరిపాటి. ఈ క్రమంలో భోజనం తినే వారి సంఖ్యను హాజరు శాతంతో సరిపోల్చుతున్నట్లు గత కొంత కాలంగా లెక్కలు చూపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నారు. వాస్తవ లెక్కలు క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల హాజరుకు, భోజనం చేసే వారికి సంఖ్యకు మధ్య ఉన్న వ్యత్యాసానికి సంబంధించిన నిధులు ఎటు వెళుతున్నాయి. మరి కొంత మంది విద్యార్థులు క్యారేజీలు నేరుగా ఇంటి వద్ద నుండే తెచ్చుకుని భోజనం చేస్తారు. అయితే వీరిని కూడా లెక్కల్లో చూపుతున్నారు. గత కొద్ది నెలలుగా పైనుండి గుడ్ల రాలేదని, చిక్కీలు రాలేదని, రాగి జావ అందలేదని విద్యార్థులు చెబుతున్నారు. ఈ హైస్కూల్‌లో కో ఎడ్యుకేషన్ ఉంది. విద్యార్థి, విద్యార్థినులు కలిసి కట్టుగా చదువుకునే ఈ పాఠశాలపై ప్రధానోపాధ్యాయుని నిఘా కొరవడింది. అందేవిధంగా పౌష్టికాహారం నిధులు దుర్వినియోగంలో ఉన్నతాధిరులు జోక్యం చేసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**పాఠశాల గేటు ముందు నుండే**
**మురుగు నీరు పారుదల..**

పులిపాక పాఠశాల ప్రధాన గేటు నుండే మురుగు నీరు పారుదల ఉందని, కాలువలు పొంగిపొర్లుతున్నప్పటికీ మునిసిపాలిటీలోని శానిటరీ అధికారులకు చెప్పి బాగు చేయించే వారు లేరని అక్కడ పనిచేసే స్వీపర్లు తెలిపారు. ఉన్నంతలో బాగు చేస్తున్నామని, ఉన్నదొక అధికారులు ఒకసారి తమ పాఠశాలను సందర్శించి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

**తరగతి గది ముందే బైక్**

పులిపాక పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నప్పటికీ విశాలమైన భవనం గాని పరిసర ప్రాంతం కానీ ఇక్కడ లేవు. చాలా తక్కువ స్థలంలోనే 1o1 భవనం నిర్మించి విద్యాబోధన అందిస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యను బోధించే అధ్యాపకులలో కొందరికి ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. కాన్సన్ట్రేషన్తో తరగతి గదిలో బోధన జరుగుతున్నప్పటికీ కొంతమంది ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా పాట చాలా సమయం ప్రారంభమైన తర్వాత రైయ్ రైయ్ మంటూ పాఠశాలలోకి వారి ద్విచక్ర వాహనాలను తీసుకురాడమే కాకుండా తరగతి గదుల ముందే ద్విచక్ర వాహనం స్టాండ్ వేసి నిలుపుదల చేస్తున్నారు. తరగతి గది ముందు బైకును ఆపుతుండడంతో విద్యార్థులకు, కొందరు ఉపాధ్యాయులకు కాన్సన్ట్రేషన్ దెబ్బతింటుందని కొందరు ఉపాధ్యాయులు చెప్పారు. ఈ పాఠశాల చుట్టూరు రోడ్లు ఉండడంతో ధ్వని కాలుష్యం ఎక్కువగా ఉందని అదనంగా ఈ బైక్ ల శబ్దాలు కొత్త సమస్యను తెచ్చి పెడుతున్నాయని, పాఠశాల బయటనే ద్విచక్ర వాహనాలను పార్క్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

**పాడుబడిన భవనంతో ప్రమాదం ఉంది : పాఠశాల పిడి సత్యనారాయణ**

పులిపాక పాఠశాలలో ఉన్న పురాతన భవన వలన ప్రమాదం పొంచి ఉందని, విద్యార్థులకు అసౌకర్యంగానూ ఉందని వెంటనే ఆ పురాతన భవనాన్ని తొలగిస్తే విద్యార్థులకు భవిష్యత్తులో రాబోయే ప్రమాదం తప్పిపోవడంతో పాటు అదనపు తరగతి గదులు నిర్మించుకోవడానికి కొంత స్థలం కలిసి వస్తుందని ఎన్ డి పి సూర్య ప్రతిక ప్రతినిధికి వెల్లడించారు. తమ పాఠశాలలో సుమారు పది గదులు మాత్రమే ఉన్నాయని , 6 7 తరగతి మినహాయిస్తే 8,9, 10 తరగతులకు రెండేసి సెక్షన్ల చొప్పున విద్యార్థులను విభజించి ఎడ్యుకేషన్ అందిస్తున్నామని తెలిపారు. ఇరుకైన గదులలో విద్యార్థులు అల్లాడిపోతున్నారని ఉన్నత అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి విద్యార్థులకు సౌకర్యవంతమైన భవనాలను కొత్తవి నిర్మించాలని, ప్రమాద భరితంగా ఉన్న పాత భవనాన్ని తొలగించాలని జిల్లా అధికారులకు పీడీ ఆకుల సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## హోర్డింగ్స్ మంజూరులో నిబంధనలు ఏమిటో చెప్పండి..!

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో హోర్డింగ్ మంజూరు విషయంలో పాటిస్తున్న నియమనిబంధనలు ఏమిటి ? అని తాను ప్రశ్నిస్తే!! దీనికి అధికారులు ఎటువంటి సమాధానం ఇవ్వలేదని,హోర్డింగ్ మంజూరు చేయటానికి ఎంత వసూలు చేస్తున్నారన్న దానికి సమాధానం ఇవ్వ లేదని, ఎన్ని ఏళ్ళకు లీజుకు తీసుకున్నారన్న దానికి సమాధానం కూడా ఇవ్వకుండా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత లేకుండా అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నా రన్నారు. నగరంలో ఇష్టానుసారంగా హోర్డింగులు ఏర్పాటు చేస్తున్నా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం వలన మునిసిపాలిటీ ఆదాయం కోల్పోతున్నదన్నారు. అయితే హోర్డింగులు లీజుకు ఇవ్వాలంటే యాడ్ ఏజెన్సీ సిసి కెమెరాలు ఏర్పాటు, ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణకు అంగీకరిస్తేనే ఇవ్వాలన్న నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనల మేరకే లీజుకు ఇచ్చారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కెమెరాల నిర్వహణ అధ్వాన ముగా ఉన్నదని, అనేక చోట్ల అలంకారప్రాయముగా మారిపోయాయన్నారు. నగరంలో పెరిగిపోయిన వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఉన్న నిబంధనలే పక్కాగా అమలు చేసి కొత్త టెక్నాలజీతో "ఏ ఎల్ పి ఆర్ అనే కెమెరాలు వచ్చాయని, వీటిని ఏర్పాటు చేస్తే ప్రతి వాహనం యొక్క నెంబర్ కూడా స్పష్టంగా కనిపిస్తుంది కనుక ఈ కెమెరాలే ఏర్పాటు చేసే విధంగా యాడ్ ఏజెన్సీ వారిని ఆదేశించాలని ఎమ్మెల్యే సూచించారు.

## గుంటూరులో బాలవికాస కేంద్రం ఆక్రమణకు ప్రయత్నం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు: నగరంలోని రెడ్డిపాలెం సమీపంలో ఉన్న అనాథాశ్రమాన్ని కబ్జా చేసేందుకు వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. గురువారం అర్ధరాత్రి వైకాపా నేత ఆరిక శ్రీనివాస్‌రెడ్డి వచ్చి హంగామా సృష్టించారని స్థానికులు తెలిపారు. నడిరాత్రిలో బాల వికాస కేంద్రంలోని చర్చిను కూల్చివేశారని పూర్వ విద్యార్థులు ఆందోళనకు దిగారు. పొక్లెయిన్‌తో భవనాలు కూల్చివేసేందుకు యత్నించారని, అడ్డుకున్న స్థానికులపై దాడికి దిగారని తెలిపారు. 50 ఏళ్లుగా పూర్వ విద్యార్థులు.. బాలవికాస కేంద్రం పేరిట అనాథలైన చిన్నారులకు ఇక్కడ ఆశ్రయం కల్పిస్తున్నారు. దివిసీమ ఉప్పెన బాధితులతో ప్రారంభమై.. ప్రస్తుతం వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తున్న ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు వైకాపా నాయకులు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణ చేపట్టారు. మరోవైపు వైకాపా నాయకుల దాడిని దళిత సంఘాల నేతలూ తప్పు పడుతున్నారు.

## పరిష్కారం కానీ క్రోసూరు
## చెరువు పోరంబోకు భూమి సమస్య



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరులోని పంచాయతీ ఆఫీస్ ఎదురు వైఎస్ఆర్ కార్ పార్కింగ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగిన క్రోసూరు రెవెన్యూ సదస్సులో క్రోసూరు చెరువు పోరంబోకు సమస్యపై స్థానిక తాసిల్దార్ వారికి మెమొరాండం ఇవ్వడమైనది . ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తిమిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా , దాదాపుగా 1500 కుటుంబాల ప్రజలు నివసిస్తున్న ఈ చెరువు పోరంబోకు సమస్య పాలకులు ఎంతమంది మారినా సమస్య పరిష్కారం కావడం లేదని , ఈ విషయమై అటు స్థానిక ప్రజాప్రతినిధులకు, కింది స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ సమస్యను పరిష్కరించలేదని అన్నారు. గతంలో 2016 భూమిని ఆన్లైన్ చేసేటప్పుడు అప్పటి టిడిపి ప్రభుత్వం 594-ఎ2 సర్వే నెంబర్ లోని , చెరువు , కొండ %డ% కొండ క్రింద ప్రాంతపు ప్రజలు నివసిస్తున్న నివాస ప్రాంతం మొత్తం 498 ఎకరాలను చెరువు పోరంబోకుగా నమోదు చేశారని , అప్పటినుండి ఈ సమస్య ప్రారంభమైందని , దీని వలన స్థానిక ప్రజలు పిల్లల చదువులు మరియు, ఇతర ఆర్థిక అవసరాల నిమిత్తం ఇతర సర్వే నెంబర్లు వేయించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివలన ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ప్రజలు చాలా నష్టపోతారని అన్నారు. ఇప్పటికైనా కొండ క్రింద ప్రాంతం సుమారుగా ఏ 22.16 సెంట్లు లో గతంలో కేటాయించిన నివాస ప్రాంతాన్ని ప్రత్యేక సబ్ డివిజన్ నెంబర్ కేటాయించి సమస్య పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్తాన్ , మాజీ ఎంపీపీ అనుమల వెంకటరామిరెడ్డి , గంజినబోయిన వెంకట్రావు , గంజిన బోయిన శ్రీను, రాచమంటి హనుమంతరావు , ఇతర ప్రజానీకం పాల్గొన్నారు.

# జిరాయితి భూముల్ని ఆన్లైన్ చేయాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్**

ప్రతి సర్వే నంబర్ లోని పట్టాదారులందరి పేర్లు ఆన్లైన్ చేసి, వారి భూముల్ని వారి పేర పాస్ పుస్తకాల్లో నమోదు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం క్రోసూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ఈ మేరకు తాసిల్దార్ కి ఒక వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు. గ్రామంలో చాలా సర్వే నంబర్లలోని భూముల్ని ఆన్లైన్ చేయలేదని, దానివల్ల పట్టాదారులు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందటానికి గానీ, వారి భూమికి సంబంధించిన లావాదేవీలు నిర్వహించుకోవడానికి గానీ వీలుకాకుండా ఉందని ఆయన తెలిపారు. ఆన్లైన్ సిస్టం వచ్చిన తొలి రోజుల్లోనే ఒక్కొక్క సర్వే నంబర్లో ఉన్న మొత్తం విస్తీర్ణాన్ని ఆన్లైన్ చేయకుండా, కేవలం ఒకటో, రెండో పట్టాదారుల పేర్లు మాత్రమే నమోదు చేసి, మిగిలిన భూమిని అడంగల్ లో "మిగులు భూమిగా" చూపిస్తున్నారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఉదాహరణకు క్రోసూరు గ్రామంలో సర్వే నంబర్ 390-బి లో మొత్తం 89 సెంట్లు విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమి, 20మంది లబ్ధిదారులు ఉండగా, కేవలం ఒక్క పట్టాదారు పేర 4సెంట్లు మాత్రమే ఆన్లైన్ చేసి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్నప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని,.. రెవెన్యూ అధికారులు కొరిన ఆరె యస్ ఆర్, ఎఫ్ఎంబి , పార్టీషన్ ఒప్పందాలు, ఇసి, తదితర అన్ని డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని, కనీసం ఈ రెవెన్యూ సదస్సుల సందర్భంగా ఆయినా ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 390-బి లోని లబ్ధిదారుల పేర్లు, పూర్తి వివరాలతో కూడిన మహాజర్ను తాసిల్దార్ జి.శ్రీనివాస రావు గారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు అనుముల లక్ష్మారెడ్డి,అనుముల లక్ష్మీశ్వర రెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ చైర్మన్ రేసులో ముందంజలో పంగులూరి అంజయ్య



**మాచర్ల, మేజర్ న్యూస్:-**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ చైర్మన్ రేసులో మాచర్ల టీడీపీ నేత పంగులూరు అంజయ్య ముందంజలో ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అంకిత భావంతో పనిచేస్తూ నియోజక వర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలిచి పార్టీని నియోజక వర్గంలో గెలిపించడంలో అంజయ్య పాత్ర మరువలేనిది. 2004 నుంచి 2014 వరకు పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు 10 సంవత్సరాలు కారంపూడి మండల పార్టీ అధ్యక్షుడుగా మండలంలో పార్టీ నీ నడిపించడమే కాకుండా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు గా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఘనత అంజయ్యది. 2014 పార్టీ అధికారంలో వున్నప్పుడు నాటి టీడీపీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో అంజయ్య విశేష కృషి చేసిన విషయం నియోజకవర్గంలో అందరికీ తెలిసిందే. 2019 లో పార్టీ అధికారం కొల్పోయాక మాచర్ల నియోజకవర్గాల్లో టీడీపీ జెండా పట్టుకోవడానికి కూడా భయపడ్డ రోజుల్లో 5 మండలాల పరిధిలోని నాయకులు కార్యకర్తలను కలుపుకొని అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నియోజకవర్గ పరిస్థితులను తెలియచేసి బ్రహ్మానందరెడ్డి గారి నాయకత్వములో పార్టీ నీ ముందుకు నడిపించిన వ్యక్తి అంజయ్య.నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ గా 2024 ఎన్నికల్లో అన్ని బూత్ లలో టీడీపీ మెజారిటీ సాధించ్ డంలో కూడా అంజయ్య తీవ్ర కృషి చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారి ఆశీస్సులు మెండుగా ఉన్న అంజయ్యకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ చైర్మన్ పదవి దక్కడం దాదాపు ఖాయమేనని నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దవరంలో ప్రపంచ చీరల దినోత్సవం కార్యక్రమం



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

ప్రపంచ చీరల దినోత్సవ సందర్భంగా నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో చిన్నారులకు ఫ్యాషన్ షో నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల వస్త్రధారణతో అలంకరణలతో ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ప్రపంచ చీరల దినోత్సవం జరుపుకుంటామని, భారతీయుల వస్త్రధారణలో చీర అత్యంత ప్రాముఖ్యమైనదని, వివిధ దేశాల స్త్రీలు భారతీయుల చీర కట్టుకు ఆకర్షితులవుతుంటారని తెలియజేశారు. కార్యక్రమంకు హాజరైన తల్లిదండ్రులు పిల్లల ప్రదర్శనను చూసి సంతోషించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేపే పెనుగొండ లక్ష్మీనారాయణకు అభినందన సభ

**గుంటూరు మేజర్ న్యూస్:**

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన సందర్భంగా జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో అభినందన సభను ఏర్పాటు చేస్తునట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. పాపి నేని శివశంకర్, ప్రముఖ రచయిత్రి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎం సిహెచ్. సుశీలమ్మ, హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి యల్లాప్రగడ మల్లికార్జునరావు తదిత



రులు ప్రసంగిస్తారన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ 1972 నుండి అరసం లో పలు బాధ్యతలు నిర్వహించి 2023 లో జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికై 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రారంభించినారన్నారు. దీపిక గ్రంథం తెలుగు పరిశోధకులకు కరదీపిక లాంటిది అన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ పల్నాడు జిల్లాలోని నూజెండ్ల మండలంలో గల చెర్వు కొమ్ము పాలెంలో జన్మించి, న్యాయవాదిగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి అరసం జాతీయ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం తెలుగు వారికి గర్వకారణం అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడుగా కృషి చేస్తున్న ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన దీపికకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించిన సందర్భంగా జనచైతన్య వేదిక అభినందన సభను నిర్వహిస్తుందన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ అభిమానులు, తెలుగు భాషా ప్రియులు అభినందన సభకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# రూ.3580 కోట్ల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఉరితాళ్లతో ఏఐఎస్ఎఫ్ నిరసన

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలో కొత్తపేట భగత్ సింగ్ సెంటర్ వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3580 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని ఉరి తాళ్లతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నెలలు గడుస్తున్నా, విద్యా దీవెన, వసతి దీవెనలను, (ఎం టి ఎఫ్ , ఆర్ టి ఎఫ్) మార్చినది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తున్నది, అందువల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి గురవుతున్నారు,




ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని, ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఆమెరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం, యాజమాన్యాల వద్ద 7 లక్షల విద్యార్థులు సర్టిఫికెట్లు ఉంచారు, యాజమాన్యాల దగ్గర సర్టిఫికెట్ ఉండడం ఎవరికి ప్రయోజనం, మరో పక్కన ప్రభుత్వం యాజమాన్యాల అందరికి పూర్తిగా చెల్లిస్తాం, విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల విద్యార్థుల వద్ద నుండే పేరు మోసిన కళాశాలలో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం వీటన్నిటిని చూస్తూ ఉన్నారు తప్ప కార్యాచరణ సిద్ధం కావడం లేదు, ఉన్నత విద్యారంగానికి సంబంధించి జీవో నంబర్ 77 పై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదు, విద్యా సంవత్సరం అమలై, విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ ప్రైవేట్ కళాశాలలో, పీజీ అడ్మిషన్స్, కేవలం రియంబర్స్మెంట్ అందకపోవడం వల్ల పది లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు,

కాబట్టి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలి, జీవో నెంబర్ 77 , రద్దు చేయాలి అని అన్నారు,

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నవ్య శ్రీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, శివ, నగర అధ్యక్షులు దుర్గా సాయి, జ్యోతిక, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టండి !

## జీఎంసీలో మహిళ కార్పొరేటర్ ఆవేదన

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థలో మూడు నాలుగు మాసాలకు ఒక మారు జరిగే కౌన్సిల్ సమావేశానికి హాజరైన కార్పొరేటర్లకు కడుపునిండా భోజనం కూడా పెట్టకుండా బిల్లులు తీసుకుంటున్నారని, అర్ధాకలితో మహిళా కార్పొరేటర్ లను అవమానించి వెనక్కి పంపిస్తున్నారని జీఎంసీలో మహిళ కార్పొరేటర్ కనకదుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన తర్వాత దాదాపు రెండున్నర గంటల వరకు కొనసాగిందని అప్పటికే చాలామంది కార్పొరేటర్లలో కొందరు షుగర్ పేషెంట్లు ఉన్నారని , బీపీ పేషెంట్లు ఉన్నారని, వారిని కూడా పరిగణలోకి తీసుకోకుండా ఏకతాటిక సమావేశం నిర్వహించడంతో పాటు భోజనానికి వెళ్లిన సమయంలో పూర్తిగా భోజనం పెట్టలేదని వారు ఆరోపించారు. అధికారుల తీరును నిరసిస్తూ నగర పాలక సంస్థలో కౌన్సిల్ సమావేశంలో భోజనం



పెట్టలేదని నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు భోజన సదుపాయాలు కల్పించడంలో విఫలం చెందారని ఆరోపించారు. తనకు భోజనం లేకపోవడంతో కౌన్సిల్ హాల్లో ఒంటరిగా కూర్చొని నిరసన తెలిపిన కార్పొరేటర్ ను లు తోటి కార్పొరేటర్లు ఓదార్చరు. అరకొర వసతలుతో మహిళలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానని మీడియాతో తెలిపారు. కనీసం నగరపాలక సంస్థ లో మహిళలకు టాయిలెట్ సదుపాయం కల్పించలేని స్థితిలో ఉందని ఈ విధానం మార్పుకై పోరాటం చేస్తానని వెల్లడించారు. ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు వద్ద అధికారులు ముడుపులు తీసుకొని వత్తాసు పలుకుతున్నరని, వచ్చిన కార్పొరేటర్లకు సరైన భోజనం వడ్డించ లేకపోయినా కాంటాక్ట ర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టి కి తీసుకు వెళతానని అన్నారు.

# యేసు క్రీస్తు ప్రేమ స్ఫూర్తిదాయకం

## - మాజీ మంత్రి ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్**

యేసుక్రీస్తు చూపిన ప్రేమ స్ఫూర్తి మనమందరం కలిగి ఉండాలని మాజీ మంత్రి ఆలపాటి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్.జీ.ఓ కళ్యాణ మండపంలో తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో పాస్టర్స్ గ్రాండ్ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఐటిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, పాస్టర్ మల్లవరపు విజయ్ అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్.పి. చైర్మన్ కత్తెర హీని క్రిస్టినా,రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందించారు. బ్రదర్ సాల్మన్ ,టిడిపి క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కారుమూరి జక్రయ్య లు సభా పర్యవేక్షణ చేసారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరి ప్రసాద్, ఖుద్దూస్,జొన్నాదుల మహేష్,ఈదర పూర్ణ చంద్ర,శాఖమూరి సురేంద్ర,దివి అనిత,కొండా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

## - డీఈఓ సివి రేణుక




**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు పట్టణంలో చల మయ్య హైస్కూల్, సంగడి గుంట నందు బాపూజీ హైస్కూల్ ఫ్రెండ్స్ 1979–80 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కమిటీ వారు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకములను ఉచితముగా పంపిణీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమమున కు ముఖ్యఅతిథిగా డిఈఓ సి.వి రేణుక హాజరయ్యారు. ఈ కమిటీ అధ్యక్షుడు బెజవాడ నాగేశ్వరరావు, చేస్తున్న సేవా కార్యక్రమాలను డిఇఓ మేడం కొనియాడారు ఈ కార్యక్రమంలో ఈ కమిటీ ప్రధాన కార్యదర్శి దేసు బాల శ్రీనివాసరావు, కోశాధికారి తాడికొండ శేష వెంకట సత్య వరప్రసాద్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు ,గుంటూరు తూర్పు ఎం ఈ ఓ మొహమ్మద్ ఖుద్దూస్, గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎండీ .ఖాసిం,దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాస్ కు కౌన్సిల్ మెంబర్గా పనిచేసిన ఎస్ సి ఎం సుభాని ,నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సాయి విశ్వనాథ్, పి లలిత్ బాబు పాల్గొన్నారు. చలమయ్య హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సభకు చలమయ్య హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఏవి. రమాదేవి అధ్యక్షత వహించారు ఇదే రోజున మా పూజ హైస్కూల్ ఫ్రెండ్స్ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరావు 61వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి సభకు హాజరైన ఆశీస్సులు అందరూ బెజవాడ నాగేశ్వరావుకి దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే అవకాశం కల్పించాలని కోరారు.

# నేడు డీజీపీ యూనివర్సిటీ పర్యటన

**ఏ ఎన్ యు/పెదకాకాని , మేజర్ న్యూస్:–**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) సిహెచ్ ద్వారకా తిరుమలరావు శనివారం రానున్నారు. వర్సిటీ డైక్మన్ ఆడిటోరియం లో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఉ.గం. 10.30లకు ఆయన పర్యటన ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమంకు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధరరావు అధ్యక్షత వహిస్తారు. గౌరవ అతిథులుగా ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, డాక్టర్ డి. చంద్రమౌళి తదితరులు హాజరుకానున్నారు.

# ప్రజల చెంతకే పరిష్కార మార్గం

**ప్రతి అర్జీకి రసీదు.. నిర్ణీయిత గడువులోగా పరిష్కారం.**

**బృగుబండ రెవిన్యూ గ్రామ సదస్సులో కలెక్టర్ అరుణ్ బాబు.**

**అంగన్వాడీ ని సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు**

**అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్.**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

భూ సంబంధ వివాదాలను పరిష్కరించుకునేందుకు రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని,ఇది ప్రజల చెంతకే వచ్చిన పరిష్కార మార్గమని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. శుక్రవారం బృగుబండ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ చక్రవర్తి అధ్యక్షత వహించారు. ఈ




సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు ఏమైనా ఉంటే, గ్రామస్థాయిలో చేపట్టిన రెవెన్యూ సదస్సుకు వచ్చి, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించు కోవాలని తెలియజేశారు. ఈ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు ఉచితముగానే పరిష్కారం చూపిస్తామని, ఎటువంటి చార్జీలు చెల్లించక్కరలేదని గ్రామస్తులకు వివరించారు.

### సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు

మండల పరిధిలోని వెన్నదేవి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో నేరుగా మాట్లాడి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేస్తున్నారా లేదా ఆరా తీశారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఎంతమంది హాజరయ్యారు. వంటి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ నిర్వాహకులను హెచ్చరించారు.

### నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

బృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఆయన పరిశీలించారు. బడికి దూరంగా ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతోకలిసి ఆయన మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసారు. కలెక్టర్ తొ పాటు డీఈవో చంద్రకళ, డ్వా మా. పిడి సిద్ధలింగమూర్తి, ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి, తహసిల్దార్ చక్రవర్తి, ఎంపీడీవో బి శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# జీసస్ ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలి

## మంగళగిరి నిర్మలా కళాశాల సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్




**మంగళగిరి, మేజర్ న్యూస్:**
ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మంగళగిరి సమీపం ఆత్మకూరులోని నిర్మల ఫార్మశీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. సిస్టర్స్ నన్ను కలిసినప్పుడు నాకు చిన్నప్పటి పాఠశాల రోజులు గుర్తుకువచ్చాయి. అప్పుడు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ. మనమేంటో ఇతరులకు తెలియజెప్పడం. ప్రతిఒక్కరి పట్ల ప్రేమ, శాంతిని కలిగి ఉండాలని జీసస్ బోధించారు. 2019 నుంచి మంగళగిరిలో నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందాను. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకున్నాను. ఎన్ని ఓటములు ఎదురైనా మనోధైర్యాన్ని కోల్పోకూడదు. వైఫల్యం విజయానికి సోపానం. అందుకు నేనే ఉదాహరణ. దేవుడు మనకు అనేక పరీక్షలు పెడతాడు. వాటన్నింటిని కృషి, పట్టుదల, కఠోర శ్రమతో అధిగమించాలి. దేవుడు ప్రతిఒక్కరికి శక్తినిస్తాడు. మన గురించి కాకుండా సమాజం గురించి కూడా ఆలోచించాలి. దేశానికి నువ్వేమి చేశావని గుర్తుంచుకోవాలి. వందేళ్ల స్వతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఇందుకు యువత తమవంతు బాధ్యత వహించాలి. మా కుటుంబంలో కూడా క్రిస్మస్ తో పాటు అన్ని పండుగలను జరుపుకుంటాం. ప్రతిఒక్కరు ఇతరుల పట్ల సహనంతో వ్యవహరించి మన సంప్రదాయాలను ముందుకుతీసుకెళ్లాలన్నారు. నిర్మల ఫార్మశీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. ముందుకు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు నిర్వాహకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ప్రార్థనా గీతంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి లోకేష్ ను శాలువా, మెమెంటోతో కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్, ఆంధ్ర లయోల కాలేజీ ఫౌండర్, డైరెక్టర్ బాల బొల్లినేని, రివరెండ్ సిస్టర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు.షౌరీలు, రివరెండ్ సిస్టర్, కళాశాల కరస్పాండెంట్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘం అధ్యక్షుడిని సన్మానించిన : యాగంటి



**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**
మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలో ఉన్న 650 ఎకరాల విస్తీర్ణం లో ఉన్న అతిపెద్ద చెరువుకి నీటి సంఘం అధ్యక్షుడిగా పోలేపల్లి గ్రామానికి చెందిన భూసాని నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు భూసాని నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆత్మకూరు చెరువుకు సంబంధించిన గ్రామాలకు త్రాగునీరు, చెరువు పరిధిలో ఉన్న పంట పొలాలకు సక్రమంగా నీళ్లు అందించాలని, ఎండాకాలంలో కూడా చెరువులో నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెరువు నీరు వృధాగా పోకుండా కట్ట పటిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ భూసాని మల్లయ్య, వెంకటరెడ్డి, అనంతరామయ్య, తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరరావు, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

# సర్వేలను సమర్థవంతంగా నిర్వహించండి

## ఎంపీపీ యలవర్తిపాటి జై బూన్ బి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**




రాష్ట్ర ప్రభుత్వం హౌస్ హోల్డ్ జియో ట్యాగ్ సర్వే, మిస్సింగ్ సిటిజన్ లను హౌస్ హోల్డ్ లకు యాడ్ చేయడం, ఎన్ పీ సీ ఐ లింకింగ్ వంటి పలు కార్యక్రమాలు చేపట్టిందని సిబ్బంది ఈ సర్వేలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రజలు సహకరించాలని ఎంపీపీ ఎలవర్తిపాటి షేక్ జై బూన్ బి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యలవర్తిపాటి షేక్ జైబున్ బి అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపిడిఓ బండి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను లను వినియోగం లోకి తేవాలని పేర్కొన్నారు. విస్తరణ అధికారి ఎ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కోరారు. స్వర్ణ పంచాయతీ కింద డేటా అప్డేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, గౌరవ ఎంపీటీసీ సభ్యులు, గౌరవ సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిఐ భాస్కర్‌ను సన్మానించిన జనసైనికులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్**
దాచేపల్లి సిఐ నూతనంగా నియమితులైన భాస్కరావు ను ఎస్ఐ పాపారావు ను గురజాల నియోజకవర్గం చిరంజీవి యువత ఉపాధ్యక్షులు జన సైనికులు బొమ్ము రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ను దుశాలువా తో సత్కరించారు. అనంతరం దాచేపల్లి ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాపారావును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి శ్రీనివాసరావు గణప రవీంద్రబాబు బొమ్ము రవి యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో విద్యా బోధన చేయాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :**
ఫౌండేషన్ లిటరసి న్యూమరసి ప్రోగ్రాంలో భాగంగా జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం గుంటూరు చౌత్రా సెంటర్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ది.19-12-2024 నుండి ది.21-12-2024 వరకు జరుగు శిక్షణలో భాగంగా రెండోవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక సందర్శించారు. ఈ సందర్భముగా ఆట,పాటల ద్వారా విద్యార్థులను బోధించే విధముగా శిక్షకులు తయారు చేసిన పలు నమూనాలను చూసి వారిని అభినందించారు అదే విధముగా అంగన్ వాడీ సూపర్ వైజర్లు, సి.డి.పి.ఓ.లు వారి దగ్గర చదివిన విద్యార్థులను డ్రాప్ అవుట్స్ లేకుండా ప్రాథమిక పాఠశాలలో చేరే విధముగా తల్లిదండ్రులను చైతన్య పర్చాలని ఈ విషయంలో ఆవసరమైతే విద్యాశాఖాధికారులు మరియు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని అందరు కలసి ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగే విధముగా కృషి చేయాలని సి.వి. రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మండలం విద్యాశాఖాధికారులు, అబ్దుల్ ఖుద్దూస్, జ్యోతి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యం.డి. ఖాసీం, సి.యం.ఓ., సమగ్ర శిక్షా, అనిల్, ఏ.పి.ఓ., శ్రీలక్ష్మి, పరిశీలకులు సూరిబాబు వివిధ మండలాలకు చెందిన డి.ఆర్.పిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ దారి మారే దెన్నడు

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**



మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు నుండి సొసైటీ కాలనీకి వెళ్ళే మార్గం నరకప్రాయంగా ఉంది ఈ దారి మారేది ఎన్నడు అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రతిరోజు ఈ రహదారి గుండా వందల సంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు పయనిస్తుంటారు. అంత రద్దీగా ఉండడానికి కారణం స్కూళ్లు, దేవాలయాలు, అపార్ట్మెంట్లు సొసైటీ కాలనీ లో ఉండటం. ఈ గుంతలు రోడ్ల వలన ఉదయం ట్రాఫిక్ జామ్ అయ్యి విద్యార్థులు స్కూల్ కి లేటుగా వెళుతున్నారు ఉద్యోగులు ఆఫీస్ కి లేటుగా వెళుతున్నారు. వర్షాలు పడినప్పుడు ఈ దారిలోని గుంతలన్నీ నీటితో నిండడం వలన స్కూలుకి పిల్లల ను తీసుకు వెళ్లే మహిళల వాహనాలు కిందపడి మహిళలకు,పిల్లలకు దెబ్బలు తగిలిన సందర్భాలు ఉన్నాయి నిత్యం అధికారులు,నాయకులు ఆ మార్గం గుండా పయనిస్తున్న పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని ఈ మార్గానికి కొత్త రోడ్డు వేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# మాచవరంలో పంట కోత ప్రయోగం

మాచవరం , మేజర్ న్యూస్



మాచవరం మండలం మాచవరం గ్రామంలోని గొడవర్తి కృష్ణ, వరి పంటలలో 25 చ. మీ. విస్తీర్ణంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా పంట కోత ప్రయోగాన్ని నిర్వహించడం జరిగింది. 5 మీటర్లు పొడవు,5 మీటర్ల వెడల్పు లో నిర్వహించిన పంట కోత ప్రయోగంలోపొలంలో 15.250కి. గ్రా. దిగుబడి రావడం జరిగింది. ఈ దిగుబడి ఆధారంగా ఒక ఎకరానికి 30 నుంచి 32 బస్తాల వరి ధాన్యం రావచ్చునని అంచనా వేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించ దానికి లిఫ్యూచర్ జనరలి టోటల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ జి.సురేష్, వారు హాజరయ్యి రైతులకు ఇన్సూరెన్స్ గురించిన నియమ నిబంధనలో వివరించారు. ప్రస్తుతం ఉన్న రబీ -2024 సీజన్ కు వరి పంటకు 630 ఒక ఎకరానికి రూపాయలను డిసెంబర్ 31 లోగా చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో మాచవరం గ్రామ ఉద్యాన సహాయకులు యం కరుణ కుమారి , వ్యవసాయ సహాయకులు యం.నరసయ్య, ఇన్సూరెన్స్ కంపెనీ వారు సురేష్ ఉన్నారు.

# టెలి ఐ.సి.యూ విధానంలో రోగులకు వైద్య చికిత్స

- **ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా రోగులకు చేయూత**
- **24 గంటలూ వైద్య సేవ లు**




**గుంటూరు, వైద్యం మేజర్ న్యూస్**

డాక్టర్.ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం ద్వారా ఆస్టర్ గా రమేష్ హాస్పిటల్స్ చే నడపబడుతున్న ఇండో బ్రిటిష్ హాస్పిటల్స్ నందు రోగులకు సీనియర్ వైద్యనిపుణులచే అత్యాధునిక వైద్య సేవలందిస్తున్నామని అంతే కాకుండా ప్రతీ రోగిని 24 గంటలూ నిరంతరం వారి యొక్క ఆరోగ్య స్థితి గతులను పరిశీలించడానికి "రమేష్ క్లౌడ్ డాక్స్"టెలి ఐ.సి.యూ వ్యవస్థ ద్వారా సెంట్రల్ కమాండ్ సెంటర్ నుంచి రోగిని ప్రతి క్షణం పర్యవేక్షించే వినూత్న వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు తెలియచేసారు. 2008 నుంచి 2020 మధ్య ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 20 వేల గుండె చికిత్సలు నిర్వహించామని గత 2 సంవత్సరాల కాలంలో ఇండో బ్రిటిష్ బ్రాంచ్ నందు 1000 గుండె చికిత్సలు 99 శాతం సక్సెస్ రేట్ తో రాయలసీమ,కోస్తా జిల్లాలు, ఉత్తరాంధ్ర మరియు సరిహద్దు తెలంగాణ జిల్లాల రోగులకు విజయవంతంగా నిర్వహించామని తెలియచేస్తూయాంజియోప్లాస్టీ చికిత్సలో మెడికేటెడ్ స్టెంట్లు,కార్డియో ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ ఆధ్వర్యంలో రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్,పేస్ మేకర్ వంటి చికిత్సలే కాకుండా చిన్న పిల్లల గుండె రంధ్రాల వ్యాధులకు డివైజ్ చికిత్సలు,చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్సా వైద్య నైపుణులచే టెట్రాలజీ ఆఫ్ ఫాలట్,సెప్టల్ డిఫెక్ట్స్ కు శస్త్ర చికిత్సలు, బైపాస్,వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని,ఇటీవలే మినిమల్ ఇన్వేజివ్ కార్డియాక్ సర్జరీ(మిక్స్) పద్ధతి ద్వారా బైపాస్ సర్జరీలను నిర్వహించామని డాక్టర్.రమేష్ బాబు తెలియచేసారు. డాక్టర్.ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం ద్వారా రోగులకు టెలి.ఐసియూ, బైపాస్, వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సలు,మిక్స్,చిన్న పిల్లల గుండె చికిత్సలు మరియు కార్డియో ఎలక్ట్రో ఫిజియాలజీ సర్వీసులు అందిస్తూ పూర్తిస్థాయి గుండె వైద్యానికి చిరునామాగా మారిందని తెలియచేసారు. ఇదే క్రమంలో ఒడిషా రాష్ట్ర ఆరోగ్య పథకం అయిన "బిజూ స్వాస్త్య కళ్యాణ యోజన" స్కీమ్ ద్వారా 40 మందికి చిన్నపిల్లలకు కూడా విజయవంతంగా వైద్య సేవలందించామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్.రాజా రమేష్, డాక్టర్.అనూప్,డాక్టర్.షహనాజ్,చిన్న పిల్లల గుండె వైద్యనిపుణులు డాక్టర్. జ్యోతి ప్రకాష్,డాక్టర్. వాసుదేవ్,డాక్టర్.కత్తుల అనూష, కార్డియాక్ సర్జన్లు డాక్టర్.శివ ప్రసాద్,డాక్టర్.భరత్ సిద్ధార్థ్,డాక్టర్.శ్రీకాంత్ మహాపాత్ర,మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్. ఛాయ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్.ధరణీంద్ర, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.మమత రాయపాటి,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్.నాదెళ్ల గిరిబాబు,క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి,యూనిట్ హెడ్ డాక్టర్.సుమ,డాక్టర్.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలు ఖండిస్తూ

# నల్లబ్యాడ్జీలతో నిరసన



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

మేజర్ న్యూస్బీ-2 అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు డేగలఅబ్రహం ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోనిపిల్లట్ల రోడ్డు వద్దగల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో 'అంబేద్కర్ చిత్రపటాలతో అమిత్ షా డౌన్ డౌన్ అంటు నినాదాలు చేస్తూ.. అబ్రహం మాట్లాడుతూ.. రెండు రోజులు క్రితం కేంద్ర మంత్రి పార్లమెంట్ లో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో 'అంబేద్కర్ చిత్రపటాలతో అమిత్ షా డౌన్ డౌన్ అంటు నినాదాలు చేసినారు. పార్లమెంటులో అమిత్ షా ఏంటి అంబేద్కర్ అని ఆరుసార్లు అంబేద్కర్ పేరును పలుకుతూ ఇలా అంబేద్కర్ ను పేరును జపించే కంటే దేవుళ్ళ పేర్లు జపిస్తే ఏడు జన్మల పుణ్య లభించేదని అంబేద్కర్ ను అవమానించారని, మీరు చెప్పిన 33 కోట్ల దేవీ దేవతల వల్ల మాకు లభించింది ముడ్డికి చీపిరి, నోటికి ముంత మాత్రమే లభించాయనీ భారత రాజ్యాంగ వలన మాకు ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ'సమానత్వం సౌభ్రాతత్వం వచ్చాయని మనందరికీ ఓటు హక్కు కల్పించాలని, అమూల్యమైన భారత రాజ్యాంగాన్ని అందించారన్నారు. అలాంటి అంబేద్కర్ ని కేంద్రమంత్రి అమిత్ షా అవమానించడం దారుణమన్నారు. అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వై యోబు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో భారత దేశ ప్రజలందరి కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆర్టికల్ 19.21 లోమనం 'జీవించే హక్కు మాట్లాడే హక్కు మనకి ఇష్టంవచ్చిన మతాన్ని స్వీకరించే హక్కును కల్పించారని 'ఆయన అవమానించడం అంటే మనందరినీ అవమానించడమే అని దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్. ఆర్.సి పల్నాడు జిల్లా రీజినల్ సెక్రటరీ బోడెపూడి జీవా సాగర్, నాగులు మీరా, మందా, డేగల మరియదాస్, యెహొషువ పి అంబేద్కర్, డి పౌలేసు, రాజు, లాజరు, నాగేశ్వరరావు, ఇశ్రాయేలు, కుటుంబరావు, ఏసోబు, చిన్న ,చిరంజీవి, తేజ, ఏసు, కుమార్ ' పున్నారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్

# సర్వసభ్య సాధారణ సమావేశం

## - ఎంపీడీవో రామచంద్రరావు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎంపీడీఓ రామ చంద్రరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ నిర్వహిస్తున్న పనులను వివరించారు. స్థానిక ఆసుపత్రిలోనే రోగులను ప్రతి చిన్న రుగ్మతకు జిల్లా ప్రాంతానికి రిఫరల్ చేయటం సరైన విధానం కాదని ఎంపీడీవో వివరించారు. ప్రతికార్యక్రమంలో అందరు అధికార్లు కచ్చితంగా పాల్గొని అన్ని వివరాలు తెలియ జేయ్యాలన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో అధికారులు అందరు కూడా హాజరైతేనే ప్రజలకు ఏ కార్యాలయం ఎలా పనిచేస్తుంది అనే ప్రతి అంశం కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. ఎవరైతే కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరు కాలేదో వారు ఈసారి నిర్వహించే కార్యక్రమానికి కచ్చితంగా హాజరు కావాలన్నారు. మండల పరిధిలోని పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ ,ఆరోగ్య శాఖ, ఉపాధి హామీ పథకం నిర్వాహకులు, అంగన్వాడీలు, ఇలా ప్రతి మండలంలో పనిచేసే కార్యాలయం సంబంధించిన అధికారులు తమ కార్యాలయంలో నిర్వహించే ప్రభుత్వ పథకాలు గురించి, పనుల గురించి వారి విధులను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, ఎంపీపీ గార్లపాటి అనసూయమ్మ, పాల్గొన్నారు.

## కెఎన్ఆర్ విద్యాసంస్థలలో ఘనంగా

# సెమీ క్రిస్మస్ వేడుకలు




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

రాజుపాలెం కొండమోడు కె.ఎన్.ఆర్. విద్యాసంస్థల నందు యూనియన్ అఫ్ అవెంజికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పిడుగురాళ్ల క్రిస్మస్ సందర్భంగా శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు కోనేటి ప్రసన్న నరసింహారావు కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బ్రదర్ సురేష్, ప్రశాంత్ పవిత్రమైన బైబిల్ వాక్యాలను చదివి వినిపించి ప్రార్థనలు చేశారు.కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు బాడిశ.మస్తాన్ రావు మాట్లాడుతూ ప్రేమ అంటేనే జీసెస్ అని,నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమే క్రైస్తవ మత సిద్ధాంతమని,ప్రేమ,కరుణ,దయ,జాలి,మానవత్వం ప్రజలందరూ కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు యాకోబ్,రాజా శ్రీనివాసరావు, సోమశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికను అందిపుచ్చుకుని ఇస్రోతో అంతరిక్షప్రయోగం



**తెనాలి, మేజర్ న్యూస్ :** కమ్యూనికేషన్ వ్యవస్థలో సాంకేతికతను అందిపుచ్చుకుని ఇస్రో తో కలిసి అంతరిక్ష ప్రయోగం కు తెనాలికి చెందిన ఎన్ స్పేస్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిద్ధమైంది. శుక్రవారం తెనాలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ స్పేస్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్స్ కొత్తమాసు రఘురాం ,సీఈవో కొత్తమాసు సాయి దివ్య లు సంస్థ చేపట్టనున్న సరికొత్త వినూత్న ప్రయోగం గురించి విలేకరులకువివరించారు. కమ్యూనికేషన్స్ సాంకేతికలతో అభివృద్ధి చేసేందుకు ఎన్ స్పేస్ టెక్ సంస్థ స్వేచ్ఛ శాట్ వి జీరో ద్వారా ప్రదర్శించనున్నట్లు సాయి దివ్య తెలిపారు. స్వేచ్ఛ శాట్ వి ఓ పేరుతో ప్రయోగించనున్న పే లోడ్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇస్రో పి. ఎస్. ఎల్. వి %ఎ% 60 మిషన్ ద్వారా పేలోడ్ ని డిసెంబర్ చివరి వారంలో లాంచ్ చేయు నున్నట్లు ఆమె తెలిపారు. కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి పరచడం పై తమకు ఉన్న అంకిత భావాన్ని స్వేచ్ఛ శాట్ వి ఓ ప్రతి బింబిస్తుందని పేర్కొన్నారు. 2020లో సంస్థ ను స్థాపించడం జరిగిందని ఫౌండర్ కొత్త మాసు రఘురాం వివరించారు .రక్షణ,ఏరో స్పేస్ రంగాలలో ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలు, స్పేస్ పరిష్కారాల్లో సంస్థ ప్రత్యేకత కలిగిందని తెలిపారు. భారతదేశం యొక్క ప్రైవేట్ స్పేస్ రంగంలో ఎన్ స్పేస్ టెక్ సంస్థ కీలక భాగస్వామిగా అవతరించిందని పేర్కొన్నారు. సమావేశంలో కొత్తమాసు కుమార్ , మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఇసుక ప్రదేశాలను గుర్తించండి

**మండల స్థాయి టాస్క్ ఫోర్స్ తనిఖీ చేయాలి**

**గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం**

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గ్రామ స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ లచే విస్తృత స్థాయిలో తనిఖీలు చేసి ఐదు హెక్టార్లు పైబడి నాణ్యమైన ఇసుక కలిగిన ప్రదేశాలను గుర్తించి గురువారం లోపు వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా లతో కలసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సమావేశంలో అజెండా అంశాలపై మాట్లాడుతూ గ్రామ స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ లచే విస్తృత స్థాయిలో తనిఖీలు చేసి ఐదు హెక్టార్లు పైబడి నాణ్యమైన ఇసుక కలిగిన ప్రదేశాలను గుర్తించి గురువారం లోపు వివరాలు అందజేయాలని అధికారులకు సూచించారు. పట్టా భూముల్లో ఇసుక మేటల తొలగింపు విషయమై కొల్లిపర తహశీల్దార్ కు నిర్దిష్టమైన సూచనలు చేస్తూ ఖచ్చితమైన పట్టాదారు పాసు పుస్తక వివరాలు అందుబాటులో వున్న ప్రదేశాలకు మాత్రమే ప్రతిపాదనలు పంపాలని , మిగిలిన దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపి లిటీగేషన్ కు ఆస్కారం లేకుండా ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల , గ్రామ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు తరచూ సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయి కమిటీకి మినిట్స్ వివరాలు తప్పక అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన మేరకు ఇసుక అందించగలిగే సామర్థ్యాన్ని కల్గి వుండడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఇసుకను అందుబాటులో వుంచేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందుకు మండల, గ్రామ స్థాయి కమిటీలు విస్తృతంగా పర్యటించి వివరాలు అందించాల్సి వుందన్నారు. సమావేశంలో డిఆర్ఓ షేక్. ఖాజావలి , ఆర్డీవో కే.శ్రీనివాస రావు , జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి డి. వెంకట సాయి, డిపిఓ బి. వి. నాగసాయి కుమార్ , హౌసింగ్ పీడీ ప్రసాద్ , రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కే. ఎస్. రెడ్డి , భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, డీఆర్ ఈఏ పీడీ విజయలక్ష్మి , కొల్లిపర తహశీల్దార్ సిద్దార్థ , తుళ్లూరు తహశీల్దార్ సుజాత , తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకానిక్ ఆర్కిటెక్చర్ డిజైన్‌లు రూపొందించాలి

**శంకర విలాస్ బ్రిడ్జి పై ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పట్టణంలోని శంకర్ విలాస్ సెంటరులో నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వల్ల కలిగే ట్రాఫిక్ రద్దీ నివారణకు అనుగుణంగా, ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబి ంచేలా డిజైన్లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి శంకర్ విలాస్ వద్ద నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి ఆర్ అండ్ బీ అధికారులు రూపొందించిన డిజైన్లపై అర్ అండ్ బీ, మున్సిపల్, రైల్వే, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. శంకర్ విలాస్ ఆర్వోబీకి సంబంధించి డీపీఆర్ కన్సల్టెన్సీ రూపొందించిన రెండు డిజైన్లు ఆర్ అండ్ బీ అధికారులు జిల్లా కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజంటేషన్, మ్యాపుల ద్వారా వివరించారు. దాదాపు కీమీ పోడవుతో అరండల్ పేట పదవ లైను నుంచి మహిళా కళాశాల వద్ద ఉన్న జంక్షన్ కు వంద మీటర్లు ముందు వరకు మొదటి డిజైన్ ప్రతిపాదన, హిందు కళాశాల సర్కిల్ ముందు వరకు రెండో డిజైన్ ప్రతిపాదనను, డిజైన్ , పిల్లర్ల నిర్మాణం, సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ లు, బ్రిడ్జ్ పై డిజైన్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మ్యాపులలో క్షుణ్ణంగా పరిశీలించి , అధికారులతో సమీక్షించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతంలో నిర్మిస్తున్న శంకర్ విలాస్ ఆర్వోబీ ఐకానిక్ డిజైన్ తో పాటు, పిల్లర్లపై జిల్లా బ్రాండ్ ప్రతిభింబించేలా డిజైన్లు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా అండర్ పాస్ ల ఏర్పాటుపై ప్రత్యేకంగా పరిశీలించి చర్య తీసుకోవాలన్నారు. మహిళా కళాశాల రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ అనుగుణంగా ప్రతిపాదించిన డిజైన్లును ఆమోదించే అంశాన్ని పరిశీలించటం జరుగుతుం దన్నారు. దీని కోసం మూడు రోజుల్లో మహిళా కళాశాల రహధారి పై ప్రయాణించే వాహనాల ట్రాఫిక్ పై 24 గంటలు సర్వే చేసి డిసెంబరు 24 నాటికి నివేదిక అందించాలన్నారు. ట్రాఫిక్ సర్వే నివేదికకు అనుగుణంగా డిజైన్ల పై చర్చించి తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ ఎం రమేష్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ఈఈలు విశ్వనాథరెడ్డి, చిన్నయ్య, అసిస్టెంట్ సిటి ప్లానర్ రెహమాన్ , రైల్వే డీఈఎన్ భరత్ కుమార్, స్ట్రక్ట్ ఇన్ ఫ్రా కన్సల్టెన్సీ ప్రతినిధులు నరేంద్ర, ప్రణీత్, సిటిజన్స్ ప్రతినిధి కుటుంబరావు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాలతోనే అభివృద్ధి

**ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ వెల్లడి**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పరిపాలనలో టెక్నాలజీని జోడించి మెరుగైన పౌర సేవలు అందించాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో విభాగాధిపతులు, అధికారులతో సంస్థ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారానే అభివృద్ధి స మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడలోని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో విభాగాధిపతులు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వ విభాగాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు %ఇాయా% ద్వారా అందిస్తున్న సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ ప్రోక్యూర్మెంట్స్ ఇంకా విస్తృత పరిచి ఏపీటీఎస్ కి మరింత ఆదాయం పెంచాలని మన్నవ మోహన కృష్ణ అన్నారు. పరిపాలనలో సాంకేతికతను జోడించి ప్రజలకు ఏవిధంగా సత్వర సేవలు అందించగలమో అధ్యయనం చేయాలన్నారు. టెక్నాలజీతో ఎన్ని లాభాలున్నాయో, అన్ని నష్టాలు కూడా ఉన్నాయని, టెక్నాలజీకి సైబర్ ఎటాక్స్ పెద్ద సవాలుగా మారుతున్నాయన్నారు. ఈ సైబర్ ఎటాక్స్‌ను కట్టడి చేసేందుకే సైబర్ సెక్యూరిటీ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దానిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న ఆయన... రాబోయేది ఏఐ యుగమని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. మానవ అవసరాలను తగ్గించి అన్ని పనులు మెషిన్లే చక్కబెట్టడం ఏఐ ప్రత్యేకత అని, మెషిన్లు మనుషుల ఆలోచనలకు అనుగుణంగా పనులు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఏఐ టెక్నాలజీతోనే సాధ్యమౌతుందన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి టెక్నాలజీ పై మక్కువ ఎక్కువ అని, వారి సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిపాలనకు సాంకేతికతను జోడించిందని, అందుకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. అంతిమంగా ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి పౌర సేవలు అందించాలని మోహనకృష్ణ సూచించారు.

# మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే గళ్లా ఆగ్రహం

**గుంటూరు, మేజర్ న్యూస్**



- శానిటేషన్ పై శ్రద్ధ చూపకపోతే ఎలా?
- ఖాళీ స్థలాల విషయంలో నిర్లక్ష్యం తగదు
- ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు మునిసిపల్ అధికారులు శానిటేషన్ విషయంలో విఫలం అయ్యారన్న విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. అయినా దానిని కప్పిపుచ్చుకునేలా అధికారులు కౌన్సిల్ లో మేము అడిగిన ప్రశ్నలకు పొంతన లేకుండా మభ్య పెట్టె సమాధానలు సరికాదు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మేము అడిగిన ప్రశ్నలకు చేస్తాం, చూస్తామన్న ధోరణి బాగా లేదని, ఖాళీస్థలాల్లో అధికంగా మున్సిపాల్టికి చెందినవి కూడా ఉన్నాయన్నారు. తొలుత వీటిని శుభ్రం చేసి, స్థల యజమానులకు నోటిసులు ఇవ్వాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించటమే కాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోతున్నాయని, అపార్ట్మెంట్ల మధ్యలో కూడా ఖాళీ స్థలాలు ఉండి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. నగరంలో రోడ్డు ప్రక్కన ఆక్రమణల తొలగింపు విషయంలో కమిషనర్ చాలా వేగంగా స్పందిస్తున్నారని, అదే వేగంతో ఖాళీ స్థలాల విషయంలో కూడా దృష్టి పెడితే సమస్య త్వరగా పరిష్కారమవుతుందని, దీని మీద త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.